కడప స్టేషన్...మద్రాసు మెయిలు నిల్చి ఉంది·—"నా జీవితంలో అర్థం కనుక్కోవాలి రాజూ" అంది ఆమె. పెట్టెలోపల ఏదో చదువుతూ కూర్చున్న డాక్టర్ రావు చిరునవ్వుతో పత్రికా పఠనం ఆపి, వినసాగాడు.

"ఇంతదాకా అందర్నీ సంతోష పెట్టబోయాను. పూర్తిగా ఎవ్వర్నీ సంతోషపెట్టలేకపోయానని కనుక్కున్నాను. ఇక ఇది ఆఖరు. మరో ఊరు పోయి, క్రొత్త పరిసరాల్లో జీవించాలి. లేకపోతే నాకు పిచ్చెక్కిపోతుంది. అంతే" అందామె.

"నీ ఆనందంకోసం నీవు చేస్తున్న పని మంచిదే కాని, అన్నయ్యా, వదినా, అంతా ఎలా? ఆలోచించావా?" అన్నాడు కంపార్టుమెంటు కిటికీ దగ్గర నిలబడి, కిటికీలోకి చూస్తూ యువకుడు.

"రాజా, ఎన్నాళ్ళిలా గడవమంటావు? నా జీతం అంతా ఇంట్లో ఇస్తున్నాను—పైగా ట్రెవేట్లు మీద వచ్చేది కూడా ఇస్తున్నాను. నేను పెండ్లి చేసుకోలేదని వదినకు కోపం.......అమ్మకు అవమానం......అందుకే పోతున్నాను......ఇంటర్వ్యూకు బాగా చదివాను రాజా—సెలక్టు అవుతానని అనుకుంటున్నాను......కొన్ని రోజులు అందరికీ, దూరంగా కొంచెం ప్రశాంతంగా గడుపుతాను."

మాటల్లో ఆవేదనా, బాధా ఎంతగానో తోచాయి రావుకి. జాగ్రత్తగా తల త్రిప్పి చూచాడు ఆమె వైపు......తల వంచుకుని కిటికీ దగ్గర కూర్చుని ఉంది......దాదాపు ఇరవయి అయిదేండ్లు ఉంటాయి కాబోలు......మనిషి చూడగానే ఏమంత కొట్టవచ్చే అందం కాదామెది—కాని మనిషి తీరులో, ఆత్మీయతా, సహృదయతా, గాంభీర్యం గోచరించాయి. ముఖంమీద మాత్రం బాధా—నిశినలువు కలిపింది.

'ఇంత చిన్న వయస్సులో ఎందుకంత ఆవేశం?' అనుకున్నాడు రావు మనసులో......

రైలు కూత వేసింది.

"రాజా, అమ్మతో చెప్పు. పూనా చేరగానే జాబు వ్రాస్తాను......సరిగ్గా ఆదివారం వచ్చేస్తాను......"

యువకుడు తలూపాడు......రైలు కదిలింది ఖాచుమంటూ.

"ఉంటాను మరి" అన్నా డతను అలాగే...... ఆమె తలూపింది.

"గుడ్‌లక్—జాగ్రత్త......" కిటికీ ఊచలు వదిలేశా డతను......మరి తర్వాత కన్పించలేదు.... ప్లాట్‌ఫారం దాటిపోయింది రైలు. ఆమె అలాగే అచేతనంగా కూర్చుంది కాస్సేపు......తర్వాత తలెత్తి చూచింది చుట్టూ......అంతా నిండిఉంది—చిన్న సెకండ్ క్లాస్ కంపార్ట్‌మెంటు......హోల్డాలూ, పెట్టె చూచుకుంది ఓసారి......చేతిలో పుస్తకం విప్పి చదువసాగింది.

రావు 'లైఫ్' పఠనంలో పడ్డాడు మళ్ళీ......

31-వ పేజీ చూడండి

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈ సమయంలో మీరు అనుకునేది ఒకటీ, జరిగేది మరొకటీ. ఏ విషయంలోను మాట తొందరపడకుండా జాగ్రత్త వహించండి. గతంలో ప్రయత్నించి ఆశ వదులుకున్న వ్యవహారాలు ఏదో విధంగా పరిష్కారానికి వస్తవి. ఆదాయంతోపాటు ఖర్చులు పెరుగుతవి. వ్యవహార రంగంలో జరిగే మార్పులను నిగ్రహంతో ఎదుర్కొన గలుగతారు. విలాస వినోద కార్యక్రమాలకు అంతరాయం వస్తుంది. ఈ సమయంలో మీరు నిర్వహించవలసిన ప్రత్యేక బాధ్యతలలో లోపం రాకుండా చూచుకొనటం అవసరం. బంధువులవద్ద నుంచి శుభవార్తలు తెలుస్తవి. వారాంతంలో మిత్ర కలహం.

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ఈ వారం చేతినిండా పని లేకపోవటంవల్ల మనస్సు పరిపరివిధాల పోతూ ఉంటుంది. ధన సంపాదన బాగుంటుంది. కుటుంబ సమస్యలు మనస్సును విరుత్సాహ పరుస్తవి. భారం తీరిపోయి నిశ్చింతగా ఉందామనుకున్న పనులే తిరిగి చేయవలసిన అవసరం ఏర్పడుతుంది. వృత్తిలో గౌరవము, ఆర్థికంగా ఫలితము పెరుగుతవి. ముందుగా మీరు జాగ్రత్తపడటంవల్ల రానున్న కలహాలు సర్దుమణిగి పోతవి. బంధుమిత్రుల వద్దనుంచి వచ్చే వార్తలు మిమ్మలను సందిగ్ధావస్థలో పెట్టగల అవకాశా లున్నవి. 6, 7 తేదులలో విలువగల వస్తువులు కొనటం, ఆదాయ వృద్ధి, మంచివారి స్నేహం.

* * *

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

శారీరకంగా సుఖం తక్కువ. స్వల్ప విషయాన్ని కూడా పెద్దగా భావించి చికాకు కలిగించుకొంటూ ఉంటారు. ప్రయాణాలు సుఖంగా జరుగవు. వృత్తిలో ఆడంబరం, గొప్పవారితో కలయిక మొదలయినవి బాగుంటవి. పుణ్యకార్యాలు చక్కగా నెరవేరుతవి. రికార్డు రూపంలో మీరు ఇతరులకు వ్రాసే విషయాలలో పొరపాట్లు రాకుండా చూచుకొనండి. వ్యవహార రంగంలో ధన వ్యయానికి సిద్ధపడి పరిష్కరించుకొనటం మంచిది. దైవానుగ్రహంవల్ల ముందు ఏమి జరుగుతుందో భయం తొలగిపోతుంది. కుటుంబంలో రోగ్యాలు వస్తూ పోతూ ఉంటవి. 5, 6 తేదు అనుకూల వార్తలు. ధ... ...

* * *

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవ...

మీరు ఈ సమయంలో పడే శ్రమకు సం... కరమైన ఒక మార్గం లభిస్తుంది. మీ ...స్సును కలవరపెట్టె ఈతిబాధలు క్ర... తొలగిపోతవి. స్వశక్తితో వ్యాపార వ్యవహారా... విజయం సాధించ గలుగుతారు. వారం మ... అకస్మాత్తుగా దుర్వార్తలు తెలియగల అవకాశా... కుటుంబ సమస్యలకు పరిష్కారమార్గం ...స్తుంది. ప్రయాణం చేయవలసి రావ... డబ్బుకు ఇబ్బందిపడే సమయంలో ఎదురుచూ... సహాయం దొరుకుతుంది. మీకు సంబంధంలేని ...యాలలో మిమ్మలను గురించి సందేహప...రుంటారు. వృత్తి ఉద్యోగాలలో శ్రద్ధతో చేసి, పదిమంది ఆదరణ, లాభము పొందగ...తారు.

మధ్య మధ్య ఆలోచనలు వెనక్కిపోతున్నాయి..... మళ్ళీ ఎప్పుడో?

మరీ రెండేళ్ళు—కనీసం ఏడాదిపైనే బాబును చూచేది—తన బాధ్యత అలాంటిది.

రైలు ఊగుతూ, పొగ లేపుతూ సాగిపోతూ ఉంది.

* * *

రాత్రి తొమ్మిదిన్నరకి ఒక్కొక్కరే కళ్ళు మూయ నారంభించారు.....ఆమె చుట్టూ చూచింది. కూర్చునే తూగటం మొదలెట్టింది.......కిటికీ లోంచి గాలి ఆమె జుత్తును రేపుతూ వచ్చింది జోరుగా.

"మీరు కావాలంటే పడుకోవచ్చు" అన్నాడు రావు ఇంగ్లీషులో ఆమెను చూచి.......ఆమె కళ్ళు విప్పి క్షణంసేపు చూచింది. "ఫర్వాలేదు......." అంది క్లుప్తంగా సరిగ్గా కూర్చుని, ఇంగ్లీషులో.

"లేదులెండి........నేను పై బెర్తుమీదికి పోతున్నాను........మీరు మీ హోల్డాలు వేసుకోవచ్చు...." అన్నాడు రావు మళ్ళీ......

ఆమె అసందిగ్ధంగా చూచింది. రావు తన పుస్తకం బెర్తుమీదికి విసిరి, జాగ్రత్తగా పై బెర్తుమీదికి ఎక్కాడు.......ఆమె హోల్డాలు విప్పింది....

మరి కాస్సేపట్లో అందరూ నిద్రాగతులయ్యారు...

రావు కళ్ళు మూసుకున్నాడే కాని, నిద్ర పట్టడం లేదు......ఇలా ఎన్నాళ్ళని? రేపు మధ్యాహ్నంనుంచి మళ్ళీ తనూ, తన పనీ—సంవత్సరం పొడుగూతా అంతే—మళ్ళీ ఎప్పుడో వీలు చిక్కితే—మద్రాసుకు పోవడం, వారం రోజులు మళ్ళీ జీవితంలో కొంత శాంతి, హాయి. ఆమె అన్నట్లు 'అర్థం'—

కళ్ళు విప్పి చూచాడు ఆమె వేపు.

పుస్తకం చదువుతూందామె పడుకుని—పరిశీలనగా చూచాడు పుస్తకంవేపు—అంతగా కన్పించ లేదు. కళ్ళు మూసుకుని అటువైపు తిరిగాడు రావు.

పాంథశాల

29 వ పేజీ తిరువాయి

రైలు ఫోర్ట్ వచ్చేసరికి పొద్దున ఏడయింది. అంతకుముందే లేచాడు రావు. లేవగానే అప్రయత్నంగా క్రిందికి చూచాడు. ఆమె కూర్చుని పుస్తకం చదువుతూంది......అలా చూస్తూ ఉండిపోయా డామెని. కాస్సేపయినతర్వాత తన ప్రవర్తనకి తానే సిగ్గుపడి, నెమ్మదిగా క్రిందికి దిగాడు. ఆమె తలెత్తి చూచింది.

"గుడ్‌మార్నింగ్" అన్నాడు మందహాసంతో.

విని వినపడకుండా "గుడ్‌మార్నింగ్" అందామె. హేండ్ బ్యాగ్‌లోంచి బ్రష్షూ, టూత్‌పేస్టూ తీశాడు రావు......సోపూ, టవలూ తీసుకుని లావెటరీలోకి పోయాడు.....మరి అయిదు నిముషాల్లో వచ్చాడు.

"హోల్డాల్ మడిచేయమంటారా?" అందామె లేచి.

"ఫర్వాలేదు ...... ఇలా కూర్చుంటానులెండి" అన్నాడు రావు.....

ఇద్దరూ మాట్లాడలేదు.

"మీరు ఏదో ఇంటర్వ్యూకు పోతున్నట్లున్నారు" అన్నాడు తర్వాత.

ఆమె తలూపింది.

"రాత్రంతా చదువుతూ కూర్చున్నట్లున్నారు?"

"అవునండి"

"మీరు—ఏ సబ్జక్ట్?" అన్నాడు మళ్ళీ.

"కెమిస్ట్రీ"—తలవంచుకుని చదువసాగిందామె..

రావు మాట్లాడలేదు......'లైఫ్ ఇన్టర్నేషనల్' చదువసాగాడు మళ్ళీ......

"పూనా ఎన్ని గంటల కొస్తుందండి?" అందామె కాస్సేపయిన తర్వాత—

"ఎనిమిదిన్నరవుతుంది—లేటు కొంచెం ఛాళా" అన్నాడు రావు.

"హోటళ్ళలో గదులు దొరుకుతాయాండి" అందామె.

"మీరు హోటల్‌లో దిగుతారా? ఫ్రెండ్సెవరూ రారా?"

"నాకు ఇదే మొదటిసారి పూనా రావటం ఎవరూ తెలీదు కూడా."

"నే నుండేది పూనాలోనే" — అన్నాడు రా...

ఆమె మాట్లాడలేదు...రావు హోల్డాలు చ... సాగాడు.

కాస్సేపయిన తర్వాత రైలు పెద్దగా కూతవేసి... రావు బయటికి తొంగిచూచాడు.....

"పూనా వచ్చేసింది......." అన్నాడు ఆమె... ఆమె లేచి నిల్చుంది......పుస్తకం హోల్డాల్‌లో ఉ... దాన్ని మడవటం మొదలెట్టింది. బరువు... కాబోలు బెల్టుతో కొంచం చికాకయింది.

"ఉండండి—నేను పస్తాను" అని రావు జా...త్తగా బెల్టు లాగి హోల్డాలు చుట్టేసి తం...రుగా ఉంచాడు.

పూనా స్టేషన్లో రైలాగింది.......ఇద్దరూ దిగా... కూలీ సామాన్లు బయటికి తీసుకుపోయాడు.

"మరి మీరు ఎక్కడికి పోతారు?" అన్నా... రావు.

"ఏదయినా హోటలుంటే అక్కడికి పోవాలి"

"హోటళ్ళయితే ఉంటాయి. కాని, కొం... 'కాస్ట్లీ'........"

ఆమె మాట్లాడలేదు.

రావు టాక్సీ పిలిపించాడు. తన సామాను డిక్కీ... వేయించాడు. ఆమె అలాగే హోల్డాలూ, పె... పెట్టుకుని నిల్చుని ఉంది. క్షణంసేపు ఆలో...చాడు అతను.

"చూడండి — నేనూ తెలుగువాడినే—మీకే అభ్యంతరం లేకపోతే మా ఇంటికి రావచ్చు—పేర...

దేశ రక్షణ నిధికై
ఉదారంగా విరాళాలు ఇవ్వండి

పాంథశాల

గదిలో ఉండండి ఈ రోజుకి—సాయంత్రంలోగా వేరేగది చూచుకోవచ్చు—" అన్నాడు.

ఆమె మౌనంగా నిల్చుంది.

అత నెవరో తెలీదు......ఆతిథ్యం స్వీకరించాలా? తనకా ఎవరూ తెలీదు ఇక్కడ—

"మీరేదో ఆలోచిస్తున్నారు......తెలిసీ తెలియని అపరిచిత వ్యక్తి ఆతిథ్యం ఎలా స్వీకరించటమా అని ఆలోచిస్తున్నారు మీరు! — మీరేం సంకోచించ నవసరంలేదని హామీ ఇస్తున్నాను ..... పదండి — తర్వాత తీరిగ్గా ఆలోచించవచ్చు — "రావు తలుపు తీశాడు.

క్షణంసేపు అతని ముఖంవేపు— పరీక్షగా చూచిం దామె......అతనూ అలాగే చూచాడు.

ఆమె లోపలికి వచ్చి కూచుంది; కొంచం ఎడంగా... సంకోచిస్తూ......అతను గ్రహించాడు.

బయటికి దిగి, సామాన్లు చూచి, ముందు సీట్లో డ్రైవరు దగ్గర కూర్చున్నాడు.

"శంభాజీ పార్క్" అన్నాడు రావు.

టాక్సీ బయలుదేరింది ఒక్క కుదుపుతో.

వెనుక సీట్లో ఆమె మాట్లాడకుండా బయటికి చూడసాగింది.

* * *

టాక్సీ శంభాజీ పార్కు ఎదురు వీధిలోంచి పోయి, ఒక ఇంటి దగ్గర నిల్చింది. రావు టాక్సీ దిగి ఇంటి లోపలికిపోయి తలుపు తీశాడు. తర్వాత వెనక్కివచ్చి, సామాన్లు లోపల పెట్టించాడు...... టాక్సీ వెళ్ళిపోయింది.

"లోపలికి రండి.....ఇదీ మా ఇల్లు—నా భాగం."

ఆమె నెమ్మదిగా రెండడుగులు వేసింది.

"మీరు ఆ గదిలో ఉండవచ్చు......నా భాగంలో అదివేరుగా ఉంటుంది—ప్రస్తుతం 'గెస్ట్స్'కోసం"

గది తలుపులు తీశాడు రావు. సామాన్లు లోప లుంచా డామెవి—ఆమె అలాగే నిలబడింది గదిలో.

"చూడండి—మీకు చల్లటి నీళ్ళు కావాలంటే ఆ తలుపు తీసుకుని బయటికిపోయి తెచ్చుకోవచ్చు. వేడినీళ్లయితే—ఇలా రండి."

ఆమెను మరో గదిలోకి తీసుకెళ్ళాడు స్నానాల గది అని గ్రహించిం దామె.

"దీన్లోంచి వేడినీళ్ళు వస్తాయి — దీనికి స్విచ్ వేయండి. ఎర్ర దీపం వెలిగిన తర్వాత రెండు నిముషా లుండి కుళాయి తెరవండి — ఇలా — వేడినీళ్ళు వస్తాయి."

" కక్కూసు అదీ అవతల ఉన్నాయి. మరి నే నుంటాను — పది గంటలకి డ్యూటీలో చేరాలి— లేకపోతే సెలవు చీటీ లెక్కచేయరు"

ఆమె థాంక్స్ చెప్పేముందే అతను వెళ్ళిపోయాడు.

తన గదిలోకిపోయి, కాస్సేపు చుట్టూ చూచు కుంది. ఒక మంచం, రెండు కుర్చీలూ, టేబిలూ, పుస్తకాలూ ఉన్నాయి. చాలా రోజుల్నుంచి అందులో ఎవరూ ఉండడం లేదని గ్రహించడానికి అట్టే కాలం పట్టలేదామెకి.

హోల్డాల్ విప్పి, తనకు కావలసిన సరంజామా అంతా బయటకు తీసింది. స్నానాలగదిలోకి పోయి, స్నానం కానిచ్చింది. తల దువ్వుకుని, వేరే చీరె కట్టు కుంది— కుర్చీలో కూచుని పుస్తకం తీసింది.

"లోపలికి రావచ్చాండి?" అంటూ వచ్చాడు

రావు, ప్లేటతోబాటు — ఆమె లేచి నిల్చుంది.

"ఆ పుస్తకం కాస్సేపు అవతల ఉంచండి— ముందు ఈ టిఫిన్ కానివ్వండి—"

"టిఫిన్ నా కక్కర్లేదండీ-" అందామె.

అతను ప్లేటు టేబుల్‌మీద ఉంచాడు.... ఆమె వేపు చూచాడు.

"మొహమాటం భోజన విషయంలో మంచిది కాదు—కాకపోయినా మీ కోసం నేనేమీ 'స్పెషల్సు' తేలేదు—నాకు చేయటంరాదు అవన్నీ—రెండు ముక్కలు—బ్రెడ్ టోస్ట్, జామ్, స్ట్రెన్స్‌కాఫీ ఇంతే. మీరు సంకోచిస్తున్నారు కాబట్టి, చెబుతున్నాను— వీటిల్లో దేనిలోనూ మత్తు పదార్థాలూ, బార్బిట్యురేట్లూ కలపలేదు నేను—" అన్నాడు నిటారుగా నిలబడి.

నవ్వకుండా ఉండలేకపోయింది ఆమె—అతనూ నవ్వాడు........

"మరి, మీరు......" అందామె. అతనివేపుచూచి—

"ఇంతసేపా! ఆత్మారాముని సంతృప్తి ఎప్పుడో అయిపోయింది. — మీకంటే ముందుగా పూర్తిచేసినందుకు అసలు మీకు నేను క్షమాపణ చెప్పుకోవాలి!"

"అదేమిటండీ—" అందామె.

"మీరు ఇది కానివ్వండి—నేను వస్తాను మళ్ళీ" అతను వెళ్ళిపోయాడు.

బ్రెడ్ టోస్ట్ అందుకుని, జామ్ వేసుకుంది దానిమీద—రాస్ప్ బెర్రీ జామ్.

అతనే చేశాడా ఇవన్నీ? ...... ఇంట్లో నౌకర్లెవరూ లేరా? అతని కుటుంబం అదీ.....

ఆలోచిస్తూ కాఫీ కానిచ్చింది ఆమె......ఇంతలో అతను వచ్చాడు.

"వెరీగుడ్—మీరు ఇక చదువు సాగించండి— వస్తాను" అన్నా డతను, ప్లేటు తీసుకు పోబోయి.

"ఆగండి" అందామె. అతను ఆగిపోయాడు.

"మీరు నన్ను చాలా ఇరుకున పెడుతున్నారు— నేను కడుగుతాను—మీరు వెళ్ళండి—" అందామె ప్లేటు అందుకుని. అతను క్షణంపాటు నేలవేపు చూస్తూ నిల్చుని, గిరుక్కున తిరిగి వెళ్ళిపోయాడు.

మరి పది నిముషాల్లో అతను మళ్ళీ వచ్చాడు. అతన్ని చూచి, ఆమె లేచి నిల్చుంది — మొదటిసారిగా అతని ఎత్తూ, ముఖ వర్ఛస్సూ ఆమెకు తెలిసినట్లయింది—దాదాపు మువ్ఫయి అయిదు సంవత్సరాలుండవచ్చు—అయిదున్నరడుగు లుంటాడు— బట్టతల ప్రారంభిస్తున్నట్టు జుత్తు—పొడుగాటి ముక్కు. బ్లూ సూట్ వేశాడు. చేతిలో ఏదో ఫైలు ఉంది. అతను కోటు జేబులోంచి ఒక తాళం తీసి ఇచ్చాడు.

"ఇది ఇంటితాళం—డూప్లికేటు నా దగ్గరొకటి ఉంది—మీరు బహుశా బయటికి పోవాలనుకుంటే మనం వచ్చిన దారినే పోండి— పార్కు వెంబడి వెడితే— 'జింఖానా' వస్తుంది అక్కడ్నుంచి ఎక్కడికయినా పోవచ్చు బస్సులో— మంచి హోటళ్ళు రెండు ఉన్నాయి అక్కడే. నేను భోజనం అదీ ఇక్కడ చేయను—సాయంత్రం ఆరు—ఏడవుతుంది నేను వచ్చేసరికి—మీరు విశ్రాంతి తీసుకోవచ్చు— మీ ఇష్టం ఇక—"

అతను తాళం ఇచ్చి వెళ్ళిపోయాడు బయటికి. తాళం పుస్తకం ప్రక్కనే ఉంచింది.

దూరంగా రోడ్డుమీద అతను ఆగి, బూటు లేసులు ముడి వేసుకోటం కన్పించిం దామెకు— పుస్తకం తీసుకుని మళ్ళీ చదువులో పడిందామె. పేజీలు తిరిగి పోసాగాయి......చాలాసేపు అలాగే చదివి భోజనానికి బయలుదేరిందామె ...... జింఖానా నిండా వచ్చేపోయే బస్సులూ, మనుష్యులు. అక్కడికి పోయి, రేపు ఇంటర్వ్యూ సమయానికి సరిగ్గా చేరుకునేందుకు బస్సు టైము కనుక్కుని వ్రాసుకుంది. భోంచేసి నెమ్మదిగా మళ్ళీ ఇల్లు చేరింది.

* * *

సాయంత్రం ఆరున్నరకంతా బాగా చీకటి పడింది—మధ్యాహ్నం అంతా చదవటంవల్ల తలనొప్పి రాసాగింది. ఎక్కడయినా రెండు ఆస్ప్రో మాత్రలుంటే బాగుండననిపించింది. గదిలో ఎక్కడా లేవు—తలుపుతీసి, గది బయట తోటలో నిల్చుంది. శుక్ల పక్ష చంద్రుడు అప్పుడే ఉదయించాడు. దూరంనుంచి బస్సుల సవ్వడీ, ప్రక్కనేఉన్న ఇళ్ళనుంచి రేడియో పాటలూ విన్పించసాగాయి. కుర్చీ తెచ్చుకుని అక్కడ వేసుకుంది.

చల్లగాలిలో మనస్సు తేలిపోసాగింది.

కాస్సేపు పుస్తకం అవతలఉంచి ఆలోచించసాగింది. రేపు ఇంటర్వ్యూ ఎలా ఉంటుందో? తను బాగానే తయారయి వచ్చింది. క్రొత్త క్రొత్త విషయాలు కూడా చూచుకుంది. దాదాపు అరగంట సేపు అడుగుతారట ప్రశ్నలు—తలుచుకుంటే గుండె కొట్టుకోసాగింది. అయినా రేపుకదా.

ఒకవేళ తను సెలక్టు కాకపోతే?

మళ్ళీ కడప, మళ్ళీ అదే కాలేజీ, అదే విద్యార్థులూ, జీవితం—తన్ను చూచి విసుక్కునే వదిన, తను సంపాదిస్తున్నానని అవమానంగా భావించే నిరుద్యోగి తమ్ముడూ, తనకింకా పెండ్లి కాలేదని ఘోషించే తోటి అధ్యాపకులూ, వెక్కిరించే వాళ్ళూ.

ఒక్క రాజామాత్రం ఉంటాడు—తనకు తమ్ముడయినా, అన్నయినా, బంధువయినా, రాజా ఒక్కడే

ఒకవేళ సెలక్టయితే?

అందర్నీ వదిలి రావాల్సిందేనా?

తమ్ముడూ, అన్నయ్యా, అమ్మా ... .రాజా—?

"ఏమిటో దీర్ఘంగా ఆలోచిస్తున్నారు?"

రావు కంఠస్వరం విని ఉలిక్కిపడింది...... లేచి నిల్చుంది.ంది

"కూర్చోండి—కూర్చోండి ....." అన్నా డతను మరో కుర్చీ బయటికి తీసుకు వస్తూ.

"ఎంతసేపయింది మీరు వచ్చి?......" అందామె తడబడుతూ.

"అయిదు నిముషాలా మువ్ఫయిఆరు సెకండ్లు" అన్నాడు రావు వాచీ చూచుకుని ...

ఇద్దరూ మౌనంగా కూర్చున్నారు.

"రేపు ఇంటర్వ్యూ పెట్టుకుని, ఇలా ఆలోచిస్తూ కూర్చుంటే ఎలా? ధైర్యంగా ముందుకు పోవాలి -మీ కర్తవ్యం మీరు కానివ్వండి—" అన్నా డతను.

"నేను ఆలోచిస్తున్నట్లు మీ కెలా తెలుసు?"— అందామె.

నవ్వా డతను చల్లగా, నెమ్మదిగా నవ్వాడు. ...

"మీ చేత్తో చెంపమీద తాకి చూచుకోండి" అన్నాడు చేతితో తాకింది ఆమె తన చెంపల్ని— వెంటనే సిగ్గుతో, అవమానంతో తలవంచుకుని, ఏమిటో కొంగుతో తుడుచుకుంది—కన్నీరు తనకు తెలియకుండానే ఎలా వచ్చింది?—

"హిస్ మాస్టర్స్ వాయిస్"
H. M. V.
క్రొత్త మోడలు రేడియోలు
పనిచేయుటలోను, శ్రావ్యములోను
శ్రేష్ఠమైనవి
"లిటిల్ నిప్పర్" AC/DC
మోడలు-5270 ధర రు. 250/-
"7 ట్రాన్సిస్టర్ - కాస్మోపాలిటన్"
మోడలు 5760 ధర రు. 350/-
"8 ట్రాన్సిస్టర్ - ఫైర్‌బర్డ్"
మోడలు-5761 ధర రు 475/-
(ఎక్సైజు, స్థానికపన్నులు అదనం)
అనేకరకాల రేడియోలు, స్పేర్‌పార్ట్సులు లభించును
మాధవ & కో,
పార్కురోడ్ : విజయవాడ_1.

శుక్లనష్టము, అత్యుష్ణము, ధాతుదౌర్బల్యము
నరముల బలహీనత, శరీర కృశత్వము, దడ
వాజీ ప్రభ (బంగారు చేరినది)
హరించి వీర్యవృద్ధి గలిగించు రసాయనం.
సీసా రు. 5/— పోస్టు ఖర్చులు రు. 1–25 అదనం
మకరధ్వజతిల్ల (పై మర్దనకు)
అంగనరములు బలహీనత చెంది వస్తుగిల్లినచో
సీసా రు. 6/- స్పెషల్ రు. 10/-పోస్టేజి 1-25
చరకాశ్రమం ఫార్మశీ (ఫోన్ 2240).
తాలూకాఫీసు ఎదుట—విజయవాడ—3.

మంచి పుస్తకాలు
జీవిత రహస్యాలు - మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు - రూ 3-50
యువతి - స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు - రూ 3-50
సంతానము - గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు - రూ 3-50
అమ్మక రహస్యాలు - వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తదారులు రూ 6-00
ఉద్యోగదర్శిని - మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందే మార్గాలు రూ 5-00
ఆత్మజ్ఞానము - శరీరానంతరం ఆత్మను గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు రూ 2-50
పోష్టు ఖర్చులుచితం క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి పి పోస్టుద్వారా మీయింటికి పంపబడును
దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర

కేలండరు ఉచితం
గ్లోరియా ద్రవాన్ని, మీ ముఖానికి రుద్ది తుడిచినంతలో అద్భుతమైన కాంతిని, మంచి అందాన్ని వెంటనే తెచ్చును. ముఖంలో ముదిరూపును పోగొట్టి చక్కని లేతదనాన్ని తెచ్చును. ఎండకు వచ్చే నలుపును, మొటిమలను నమ్మకంగా పోగొట్టును. గ్లోరియాతో పెద్దబొమ్మకేలండరు ఉచితంగాయివ్వబడును
వెల రూ 1-75 అన్నిషాపుల్లో దొరకును.
JANITA PRODUCTS, ELURU A.P.

"క్షమించండి—మిమ్మల్ని ఇబ్బంది పెట్టానేమో" అన్నాడతను. ఆమె అడ్డంగా తలూపింది.

"లోపలి బాధలు పెరికి చెప్పుకుంటే పోతాయి" అన్నాడతను మృదువుగా—ఆమె తలెత్తి చూచింది.

"ఎవరితో—కొన్ని కొన్ని విషయాలు బయటికి చెప్పుకుంటే కాని,ఆవేదన తగ్గదు. మీ బాధను తగ్గించుకోవచ్చు అలా— చెప్పండి! రేపటి ఇంటర్వ్యూ అంత ముఖ్యమైందా మీకు?" అన్నాడు రావు.....

ఆమె ఏమీ చెప్పలేక ఊరుకుంది.

"మీరు ఈ ఇంటర్వ్యూలో సెలక్టు అవుతారు. నేను చెప్పగల్ను" అన్నాడు రావు.

"మీ కెలా తెలుసు—?" అంది ఆమె. అతను నవ్వాడు.

"ఇంట్యూషన్ అనుకోండి—అలా అనిపిస్తుంది అంతే—"

కాస్సేపు ఇద్దరూ మాట్లాడలేదు.

"కడపలో మీ తో మాట్లాడిన వ్యక్తి మీ తమ్ముడా?"

"కాదు—తోటి సహోధ్యాయి! ఒకప్పుడు—ప్రస్తుతం స్నేహితుడు మాత్రమే— దురదృష్టవంతుడు—"

"ఏం?"

"అతనికి పెండ్లయిన సంవత్సరంలోనే భార్య కాన్పులో చనిపోయింది—ఎంతో మంచివాడు—"

అటునించి సమాధానం రాలేదు. తలెత్తి చూచిందామె........అత నక్కడ లేడు—

చుట్టూ చూచింది—తోటలో లేడు లోపలికి పోయింది—అక్కడ కిటికీలోంచి బయటికి చూస్తూ నిల్చుని ఉన్నాడు అతను—

"మీకు కష్టం కల్గించే మాటేదయినా అన్నానా" అందామె.

అతను అడ్డంగా తలూపాడు. తర్వాత ఆమెకు ఎదురుగా తిరిగి నిల్చున్నాడు—

"అతని పేరేమన్నారు—?"

"రాజు—"........అతను విషాదంగా నవ్వాడు. "భగవంతుడి 'సెన్స్ ఆఫ్' హ్యూమర్ ఇలాంటిది! రాజు—రావు!" అన్నాడు వింతగా.......

ఆమె ఆశ్చర్యంగా చూచింది!

అయితే అతను (రావు) వివాహితుడా? భార్య? ఏమనడానికీ తోచక, అలాగే నిలబడిపోయిందామె. అతనే నిశ్శబ్దం భంగం చేశాడు.

"పదండి—భోంచేసివద్దాం—"

ఆమె మాట్లాడకుండా అతన్ననుసరించింది

హోటల్లో తింటూ, ఇద్దరూ తమ తమ కథల్ని చెప్పుకున్నారు—భోజనం కానిచ్చి, ఇంటికి వచ్చేసరికి దాదాపు తొమ్మిదయింది.

ఆమె నేరుగా తన గదిలోకిపోయి, చదువు మొదలెట్టింది.

రాత్రి పన్నెండు అయేవరకు అలాగే చదువుతూ కూర్చుంది. చదివినకొద్దీ భయం వేస్తోంది! అగాధం లాంటి సబ్జక్టు—పోయేకొద్దీ అంతు దొరకడం లేదు—

పన్నెండు గంటలయిపోయింతర్వాత పుస్తకం మూసేసి, కిటికీ దగ్గరకు వచ్చిందామె. అందులోంచి అతని గది కన్పిస్తోంది—అతను మూలగా టేబిలు మీద ఉన్న ఫోటో ఒకటి తుడుచి, దానిమీద ఉంచుతున్నాడు. దాన్ని అతను జాగ్రత్తగా టేబిలుమీద ఉంచాడు. మళ్ళీ చేతుల్లోకి తీసుకున్నాడు. మృదువుగా దాన్ని చుంబించాడు. మళ్ళీ దాని వంకే చూస్తూ టేబిలుమీద ఉంచాడు తర్వాత అలాగే టేబిలు దగ్గర కుర్చీలో కూర్చుని, ముంజేతులమీద తల ఆన్చిఉండిపోయాడు.

చాలాసేపు అలాగే చూస్తూ నిల్చుంది ఆమె. తర్వాత దీపం తీసేసి పడుకుంది.

తలలో ఆలోచనలు ఉవ్వెత్తున అలల్లా రేగాయి. ఏమిటో ఆవేదన—తనొక్కతేకాదు—అందరూ ఇంతేనా? ఈ కొరవ, ఏదో అస్థిరత, ఏదో వెరపు, ఏదో దొరకని, చేయిజారిపోతూన్న ఇదమిత్థమనలేని వస్తువు అందరికీ ఒకటేనా?

* * *

మర్నాడు ప్రొద్దున్నే మళ్ళీ ఏడుకల్లా బ్రెడ్ టోస్టు, వెన్న, కాఫీలతో తయారయాడు రావు.

ఇద్దరూ కలిసే టిఫిను కానిచ్చారు.

"అన్నట్లు మీ ఇంటర్వ్యూ ఎన్నింటికి?" అని అడిగాడు.

"రెండున్నరకి......." అంది ఆమె.

"అయితే మీరు ఒంటిగంటకే బయలుదేరి, భోజనం కానివ్వండి. నేరుగా బస్సెక్కి సమయా-

. . . .

గుఱ్ఱం కొనుక్కున్న రాముడు సోముణ్ణి అడిగాడు: "అయితే ఈ గుఱ్ఱం పేరూ?" అని "ఏమో మరి. నేమాత్రం 'ఎఱ్ఱి మొగమా' అంటా" నన్నాడు సోముడు.

. . . .

నికి చేరుకోవచ్చు" అన్నాడు రావు.........లేచి పోతూ.

"మీరు వెళ్ళాలా?" అంది ఆమె.

"అవునండి......మీకు దోవ తెలుసా? రూట్ నంబర్ ఎనిమిది—"

"తెలుసులెండి" అంది ఆమె.

ఒంటిగంటకంతా డిగ్రీలూ, థీసిస్‌కాపీ, సర్టిఫికేట్లూ పట్టుకుని బయలుదేరింది ఆమె. ద్వారం దగ్గర కలిశాడు రావు క్షణంసేపు ఇద్దరూ మాట్లాడలేదు.

తను లెక్చరర్ ఉద్యోగానికి ఇంటర్వ్యూకు పోతున్నప్పుడు అమ్మకు నమస్కారంచేసి బయలుదేరింది. సెలక్టయింది—మొన్న బయలుదేరేటప్పుడు ఎందుకనో ఆ పని చేయలేదు......

"వెళ్ళిరండి — ఏమాత్రం జంకు లేకుండా దంచేయండి—గుడ్‌లక్" అన్నాడు రావు.

అతని కంఠంనుంచి ఆ మాటలు ఉత్సాహంగా, ఆప్యాయంగా, ధైర్యం చెబుతున్నట్లు వచ్చాయి.

"థాంక్స్" అంది ఆమె బయటికి నడుస్తూ.

రోడ్డు వెంబడే నడుస్తూ పోతూ ఆలోచించ సాగింది. ఎందుకింత గుండె దడ? ఇంటర్వ్యూవల్లనేనా ఈ ఆవేదన, లేక........?

వెనుదిరిగి చూచింది ఇంటివేపు......

బయట గేటు దగ్గర నిలబడి తన వేపే చూస్తున్నాడతను........తన్ని చూచి చేయి ఊపాడు......

* * *

ఇంటర్వ్యూకు దాదాపు పద్ధెనిమిదిమంది వచ్చారు.........తను ఒక్కతే అందులో స్త్రీ. అందరూ తనవేపే చూడటం......హాల్లో కుర్చీలో కూర్చుని థీసిస్ చదవడం మొదలెట్టింది.

అయిదో ఏటినుంచి. పదహేడేళ్ళలో చదివి నేర్చుకున్నదంతా ఒక్క పావుగంటలో తూస్తారు—ఆ క్షణంలో అన్నీ జ్ఞాపకం రావాలి—సరిగ్గా జవాబీయాలి—తగ్గకూడదు—సందేహాలకు తావుండకూడదు. మొదటి అభ్యర్థి లోనికి పోయాడు. అందరూ నిశ్శబ్దంగా కూర్చున్నారు బయట......టి. ఏ. ఫారమ్మునింపి ఇచ్చేశారు......దాదాపు ఇరవయి నిముషాలకు అతను బయటికి వచ్చాడు. ముఖం వాడిపోయిఉంది .... .అందరూ చుట్టూ మూగారు.

"బాబోయ్—దుమ్ము ఎదలగొడుతున్నాడు వాడెవడో! ఇక్కడి యూనివర్శిటీ రీడరుట—ఊరికే రమ్మన్నారుట— వాణ్ణి తప్పించుకోలేం!" అన్నాడు ముఖం కళలు మారాయి.

"ఆటామిక్ — ఎనర్జీనుంచి ఒకడు, ఇక్కడి అసిస్టెంటు డైరెక్టరూ, ఈ రీడరూ ఉన్నారు" అన్నాడతను.

దాదాపు అయిదున్నరకు అందరూ అయిపోయారు. ఆఖరున ఆమెను పిలిచారు— ఆమె గుండె కొట్టుకుంది— ఇంటర్వ్యూగదిలో అడుగు పెట్టింది — తలెత్తి చూచింది. కుర్చీలో కూర్చుంది— ఇంతలో ఎవరో వచ్చారు.. ..

"హలో— కూర్చోండి" అన్నాడు చేర్మన్ అతన్నుద్దేశించి. అతన్ని చూచి ఆమె ఉలిక్కిపడింది.

రావు నవ్వుతూ వచ్చి ఎదురుగా కుర్చీలో కూర్చున్నాడు. ఆయనకు అక్కడేం పని? ఈయనేనా రీడర్ ! తనతన్ని అడగనైనాలేదు ఏంపని అని ! తన ఊరూ, పేరూ, ఉద్యోగం, జీతం వగైరాలన్నీ అడిగి అసలు సబ్జక్టు మీద ప్రశ్నలువేశారు...... . రావుకూడా అడిగాడు. అతను అడిగిన ప్రశ్నలు చాలామటుకు తను చదివినవే— కాని సరిగ్గా, పూర్తిగా సమాధానం చెప్పడం చాలాకష్టమైనది—ఇంటర్వ్యూ అయిపోయింది— ఆమె బయలుదేరబోతూండగా చేర్మన్ అన్నాడు :

"ఉద్యోగంఇస్తే వెంటనే చేరుతారా ?" అని.

"ఒక నెల టైము కావాలి" అందామె...,

ఇంటర్వ్యూ కాగానే బయటికి నడిచింది.... తను ఎలా చేసిందో అని తర్కించుకుంది.... అన్నిటికంటె తనని అతను వేసిన ప్రశ్నలే చాలా తికమకు పెట్టాయి— కావాలనే అతను, తను ఇంటర్వ్యూ పానెల్‌లో ఉంటాడన్నసంగతి దాచి ఉంచాడా ? తనమీద అలా ప్రశ్నలు కురిపించడం ఎందుకు ?

తను బయటికి వచ్చి బస్సుకోసం కాచుకుని నిలబడింది

ఇంతలో అతను వచ్చాడు... కార్లో. అతనికి కారుందా? "రండి" అన్నాడు. ఆమె వెనక సీట్లో కూర్చుంది; అతని ప్రక్కగా...కొంచెం దూరంగా. కారు కదిలింది —

"మీరు చాలా బాగా సమాధానాలు చెప్పారు"— అన్నాడతను.

"మీరు అసలు పానెల్‌లో ఉంటారని చెప్పలేదే ? అందామె.

"నాకూ తెలియదు.... రెండు గంటలకి యూనివర్శిటీకి ఫోను వచ్చింది—నన్ను అర్జంటుగా రమ్మని. వెంటనే వచ్చాను...కాకపోయినా, వాడి ఫైనల్

మిస్ట్రెస్—మీదే బ్రాంచో నాకు తెలీదు—" అన్నాడతను....

"నాదీ అదే" అంది.

"ఇప్పుడు తెలుసుగా" అన్నాడతను.... కారు ఇంటిదగ్గర ఆగింది.... ఇద్దరూ దిగారు....

రాత్రి తొమ్మిదిన్నరదాకా మాట్లాడుకుంటూ కూర్చున్నారు. ఆమెకు తనమీద తనకే ఆశ్చర్యం కలుగసాగింది — ముక్కూ ముఖం తెలియని మనిషితో ఈ పరిచయం ఏమిటి, ఈ మాటలేమిటి, ఈ వింత ఏమిటి అని.

అతనికీ అదే ఆలోచన. ఎన్నడూ లేనివి, ఇన్ని రోజులతర్వాత ఇప్పుడొక అపరిచిత యువతికి ఆతిథ్యం ఇవ్వడం, ఇలా మాట్లాడడం— విచిత్రంగా ఉంది—

"మీకు సెలక్షన్‌వస్తే వచ్చి చేరుతారా ?" అన్నాడు.

"ఏమో !" అందామె.

"అంటే? మరి ఇంటర్వ్యూ కెందుకొచ్చారు?"

"ముందు ఎలాగో వచ్చేశాను... ఇప్పుడు అందర్నీ వదిలి రావడమంటే అదో బాధ అనిపిస్తుంది."

"అందరూ అలా అనుకుంటే దేశం ఏమవుతుంది ?"

ఆమె మాట్లాడలేదు. ఆమె అన్నది యదార్థమే. ఎంత ఆలోచించినా, అందరూ తనమీద ఆశలు పెట్టుకుని, ఆధారపడి ఉన్నప్పుడు, తను స్వార్థంతో తన బతుకుదోవ తను చూచుకొని, గూట్లోంచి రెక్కలువచ్చిన పురుగులాగా ఎగిరిపోతే—వాళ్ళగతేం కావాలి ? తను ధర్మం నిర్వహించాలి కదా? బహుశా ఆ ధర్మనిర్వహణ భారంలోనే సుఖం ఉందేమో?

ప్రొద్దున్నే టాక్సీలో రైలుస్టేషనుకు బయలుదేరారిద్దరూ .... దారిలో ఇద్దరూ మాట్లాడలేదు. అతను గంభీరంగా, మౌనంగా కూర్చున్నాడు. కార్లో ఆమె ఉండి ఉండి అతనివేపు చూడసాగింది. భావాలు లోపల ఎలా రేగుతున్నా బయటికి ప్రశాంతంగానే ఉంది.

"ఓ సంగతి అడగనా ?" అందామె అతనిని చూస్తూ.... గంభీరముద్ర తొలగి అతని ముఖంలో కొంచెంగా మందహాసం మొలిచింది.

"నిన్నరాత్రి మీరు తుడిచి టేబిలుమీద ఉంచిన ఫోటో ఎవరిది?" అంది. అతను కళ్ళార్పకుండా అలాగే చూడసాగా డామె వైపు....

ఆమె భయపడింది — తను అనుకున్నంతా అయిందా ? గతంలోని మధురస్మృతు లతన్ని వదలవా ? ఆ ఫోటో అతని భార్యదన్నమాట !

"చెప్పండి—" అంది మళ్ళీ, అలాగే చూస్తూ—

"బాబుది — మద్రాసులో తాతగారింట్లో ఉన్నాడు"

"ఎన్నేళ్ళు?" అందామె కుతూహలంగా.

ఆరేళ్ళు — మొన్ననే పుట్టినరోజు. అక్కణ్ణుంచే వచ్చింది మొన్న మీతోబాటు."

రైలుకోసం కాచుకుని, నిల్చున్నా రిద్దరూ... ఒకరికి ఏదో కావాలి—అదేదో తెలుసు— కాని అది లభిస్తుందా లేదా తెలీదు— మరొకరికి ఏదోకావాలి అదేదో తెలీదు—రైలు వచ్చేసింది. సెకెండ్ క్లాసులో కూర్చుందామె ... సామానంతా చేర్చాడతనులోనికి

"మీకు థాంక్స్ చెప్పాలి నేను—మీరే కనుక లేపోతే—" మధ్యలో ఆగిపోయిందామె .... అతని కన్నుల్లోంచి ఏదో తీక్షణమైన భావం తన్ను ప్రశ్నిస్తోంది.....

క్షణమాత్రం మనస్సు స్వాధీనం తప్పింది — అతనికి. వెంటనే నిగ్రహించుకున్నాడు — ఛా ఏమిటీ బలహీనత! జీవితంలో ఇలా ఎన్నిరోజులు గడవలేదు — చీకటి నిండిపోయిన జీవితంలో ఇప్పుడిక వెన్నెల కురుస్తుందా ? ఇదేదో రాలిపోతున్న చుక్కనుంచి అంతరిక్షంలో కరిగిపోయిన కాంతి— క్షణికం — రైలు కదిలింది నెమ్మదిగా — అతని గుండె కొట్టుకుంది— ఆమె అతన్ని నేరుగా చూడలేకపోయింది — ఏమో చెప్పాలి—ఏదో ఎడదలోంచి కుతుక బిగించి మాట రానీదు—

"మీ పేరు నాకు తెలియదు" అంది వణికే పెదవులతో.

"రావు— మధుకరరావు" అన్నాడతను ఆశ్చర్యపోయి. రైలు వేగం హెచ్చించింది.

"నమస్కారం రావుగారూ— థాంక్స్—" అంది చేతులు జోడించి — "మళ్ళీ కలుద్దామని ఆశిస్తున్నాను" అంది. గొంతు పెగిలిరాలేదు.

"మీపేరు చెప్పలేదు—" అన్నాడతను—

"లలిత" అంది .... కంట్లోంచి నీరు జారింది

అతనలాగే నిల్చుండిపోయాడు — అయితే ఎవ్వే తిరిగ రాదు — లలిత అయితే ఆమె తిరగ రాదు— తనకు తెలుసు. ★

శ్రీదేవి

19-వ పేజీ తరువాయి

కూతురూ, ఆరేళ్ల కొడుకూ ఉన్నారు. తరుచూ తనతో వారిని కూడా తీసుకువస్తూండేది. అప్పుడప్పుడు తన ఇంటివద్ద మరిదిఉంటే అతనివద్ద పిల్లల్ని వదిలిపెట్టి వచ్చేది. కాని, అలా వచ్చినప్పుడు తొందరగా తిరిగి వెళ్ళిపోయేది. అందువల్ల శ్రీదేవి ఆమెను ఎప్పుడు వచ్చినా పిల్లల్ని తీసుకురమ్మని చెప్పేది.

లీలా, సురేష్, సుభద్రమ్మ కూతురూ, కొడుకూనూ. చాలా చలాకి అయినవాళ్ళు. వాళ్లతో శ్రీదేవికి చాలా సరదాగా గడిచేది. వాళ్ళు బోలెడన్ని సినిమా పాటలు పాడేవారు. శ్రీదేవిని వీణమీద అవన్నీ వాయించమనేవారు. ఆమె వాయిస్తూండేది. తమ ఇంటికి రమ్మని శ్రీదేవిని అనేకసార్లు పిలిచారు. శ్రీదేవికి వెళ్లాలనిఉన్నా, జయమ్మ ఒప్పుకోదనే భయంవల్ల అలాగే వస్తానని వాయిదా వేస్తూండేది. సుభద్రమ్మకు కూడా జైలు జీవితంలాంటి ఈ ఇంట్లోంచి శ్రీదేవిని కాస్త ఊపిరి పీల్చుకునేట్టు చెయ్యాలని ఉండేది. ఆమెకు జయమ్మ ఊహాలూ, అనసూయమ్మ మూర్ఖత్వం తెలుసు. వాళ్లిద్దరికీ ఏ సరదాలూ అక్కరలేదు; వాళ్ల ఉద్దేశం శ్రీదేవికీ అక్కరలేదనీ.

మూడు నెలలు తిరిగేసరికి సుభద్రమ్మ పాలం వ్యవహారాలు ఒక దారికి వచ్చాయి. శ్రీదేవి కుట్లూ, అల్లికలూ బాగా నేర్చుకుంది. జయమ్మకు, సుభద్రమ్మ చాలా ప్రీతిపాత్రురాలైంది.

ఉందనీ, శ్రీదేవికి జాకెట్లూ, పరికిణీలు కుట్టడం నేర్పుతానని చెప్పింది. శ్రీదేవి గదిని కొద్దిగా సర్ది, కొత్త అందం వచ్చేటట్లు చేసింది. మొత్తానికి ఆ ఇల్లువదిలి ఆమె వెళ్లేసరికి ఆమె ఆ ఇంట్లో ప్రతి వ్యక్తి ప్రీతికీ పాత్రురాలైంది.

తన తల్లికి ఇలాంటివేమీ తెలియవు! పైగా అక్కర్లేకపోవడమువల్ల శ్రీదేవికి కుట్లూ, అల్లికలూ మొదలైనవి ఎక్కువగా రావు. సుభద్రమ్మ తన కవన్నీ నేర్పుతాననడంతో, ఆమెలో ఎన్నో సరదాలు బయల్దేరాయి. ఏ వయసువారితో ఆ వయసు మాటలు మాట్లాడగల శక్తి సుభద్రమ్మకుంది. శ్రీదేవిని ఈ ఇంట్లో వాళ్లేలా పెంచుతున్నారో ఆమె ఇట్టే గ్రహించింది. శ్రీదేవంటే సుభద్రమ్మకు ఎంతో ఇష్టం ఏర్పడింది.

ప్రస్తుతం ఆ ఇంట్లోఉన్న వాతావరణంలో సుభద్రమ్మలాటి వ్యక్తి ప్రవేశించడం శ్రీదేవి కెంతో ఆనందం కలిగించింది. ఎప్పుడూ తన తల్లి తండ్రులమధ్య జరిగే వివాదాలుతప్ప ఆమెకు ఆలోచించదగిన విషయాలే దొరికేవికాదు. అటువంటిది సుభద్రమ్మ వచ్చి వెళ్లాక, ఎన్నో కొత్త రకాల ఆలోచనలు ఆమె మనస్సులో ప్రవేశించాయి. ఎన్నో కొత్త విషయాలు తనకు తెలిసినట్లయింది. తన తెలివితేటల్నీ, కాలాన్నీ వినియోగించుకోవడానికి అనేక మార్గాలు స్ఫురించసాగాయి ఆమెకు. ప్రతి రోజూ సుభద్రమ్మకోసం ఎదురుచూడడం ఆమెకు పరిపాటయింది.

తరుచూ విశ్వేశ్వరరావుగారింటికి రావడానికి సుభద్రమ్మకు కూడా శ్రీదేవికి కుట్లూ, అల్లికలూ నేర్పడం ఒక సాకు అయ్యింది. ఆమెకు ఎనిమిదేళ్ల

అవాళ ఎలాగైనా శ్రీదేవి విషయం జయమ్మ దగ్గర కదపాలని సుభద్రమ్మ నిశ్చయించుకుంది. చాలాసేపు జయమ్మ తనకు చేసిన ఉపకారం గురించి జయమ్మను ఎంతో పొగిడాక, సుభద్రమ్మ, "రేపు లీల పుట్టినరోజు అత్తయ్యా! నువ్వొకసారి మా ఇంటికి రాకూడదూ? మేం బీదవాళ్ళమైనా ఏదో—ఇంత నా చేత్తో చారూ అన్నం తిందువుగాని" అంది జయమ్మతో, తను అడగదల్చుకొన్న దానికి నాందిగా. శ్రీదేవి కూడా అక్కడే ఉంది. జయమ్మ మనస్సవాళ మంచిస్థితిలో ఉంది.

"నేనేం కదలగలనే సుభద్రా? నా వంట్లో ఈమధ్య మరీ బాగుండటంలేదు. లేకపోతే నీ ఇంటికి రావడంకోసం నీచేత ఇన్నిసార్లు అడిగించుకోవాలా?" అంది జయమ్మ.

"ఎప్పుడూ అలాగే అంటావు అత్తయ్యా! వదినె అసలే బయటికి రాదు. నీ వంట్లో బాగుండదు. అసలు మీ రెవరూ రాకపోతే పిల్ల పుట్టినరోజే చెయ్యను" అంది సుభద్రమ్మ కోపం నటిస్తూ.

"అదేమిటే అలా అంటావు. పోనీ శ్రీదేవిని పంపిస్తానులే; నీకు అంత సరదాగాఉంటే. కాని, నాకు తెలియకడుగుతాను! పోనీ పిల్ల పుట్టినరోజు మా ఇంట్లోనే చెయ్యకూడదూ. నే నన్ని ఏర్పాట్లూ చేయిస్తాను" అంది జయమ్మ. సుభద్రమ్మ గొంతులో పచ్చివెలక్కాయ పడింది.

"ఆఁ! ఎందుకులే అత్తయ్యా బోలెడుమందిని పేరంటం పిలిస్తాను మరి. వాళ్ళందరూ వస్తే, ఇక్కడ మీకు నానా చికాకౌతుంది" అంది సుభ